నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 23 నవంబర్ 2025
పేజీలు 8







# టిడిపితోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి

- వైకాపా పాలనలో ముస్లిం మైనార్టీలకు వేధింపులు
- పలమనేరు మిస్బా,నంద్యాల అబ్దుల్ సలాం సంఘటనలే నిదర్శనం
- పేద ముస్లిం అమ్మాయిల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం అమలు చేశాం
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- ఎమ్మెల్యే షాజహాన్ భాషతో కలిసి మిస్బా కుటుంబానికి ఆర్థిక సాయం
- హాజరైన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమం,న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తెలిపారు.శనివారం మంత్రి ఫరూక్ మదనపల్లిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి పర్యటించారు.తొలుత బెంగళూరు రోడ్డులో ఓ షాపు ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొన్నారు.ఆ తర్వాత ఎమ్మెల్యే స్వగ్రహానికి వెళ్లి తేనేటి విందులో పాల్గొన్నారు.ఇక్కడ ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పలు విషయాలపైన చర్చించారు.ముందుగా మంత్రికి ముస్లిం మైనార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.రాష్ట్రంలో మైనార్టీల కోసం జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రి వివరించారు.ఆ తర్వాత మిషన్ కాంపౌండ్ కు చేరుకొని వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర అవమానానికి గురై పలమనేరులో ఆత్మహత్యకు పాల్పడిన మిస్బా కుటుంభానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గత 17 నెలలుగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుతున్నాయని చెప్పారు.గత వైసిపి ప్రభుత్వంలో మైనార్టీల పైన అనేక దాడులు జరిగాయని తెలిపారు. ముఖ్యంగా పలమనేరులో మిస్బా,నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబీకులను వేధించి వారి ఆత్మహత్యకు కారణమయ్యారని గుర్తు చేశారు.గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క ముస్లిం కుటుంబానికి న్యాయం జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలుగుదేశం ప్రభుత్వంలోనే పేదముస్లిం అమ్మాయిల పెళ్లిళ్లకు దుల్హాన్ పథకం అమలు చేసిన విషయాన్ని తెలియజేశారు.మిస్బా కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారని చెప్పారు.పుంగనూరులో రెండు సెంట్లు నివాస స్థలం,గృహాన్ని నిర్మించేలా ప్రభుత్వం ముందుకు రావడం సంతోషమన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింలకు పక్షపాతి అన్నారు.ముస్లింల అభ్యున్నతి కోసం తగినన్ని నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.మిస్బా కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రూ.5 లక్షలతోపాటు,తాను ఒక లక్ష రూపాయలు అందజేయడం జరిగిందన్నారు.వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ సాహెబ్,టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మిగతా 2లో

## ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలి

-ప్రభుత్వం చేసే మంచిని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలి,,

-ప్రతి కార్యకర్తకు మంచి జరుగుతుంది,,

-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను తెలియజేయాలని, ప్రతి కార్యకర్తకు మంచి జరుగుతుందని, కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం కార్యకర్తలతో మాట్లాడుతూ మిగతా 2లో




## నేడు ముక్కా ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఉచిత కంటి వైద్య శిబిరం

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు (కూడా) చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పర్యవేక్షణలో ముక్కాఫౌండేషన్ ఆధ్వర్యంలో రైల్వేకోడూరుటౌన్ "హెచ్ఎంఎం" హైస్కూల్లో ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహిస్తున్నట్లు ముక్కా రూపానందరెడ్డి తెలియజేశారు. ఉచితకంటి వైద్యశిబిరానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న రైల్వేకోడూరు, ఓబుళవారిపల్లి, పుల్లంపేట, చిట్వేల్, పెనగలూరు అయిదు మండలాల ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్న వారు, నార్మల్ చెకప్‌కోసం ప్రజలందరూ తరలివచ్చి ఉచితసేవలను వినియోగించుకో వాలని మనవి చేశారు.ఈ సందర్భంగా ఐదు మండలాల "యన్‌డిఏ" కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమనికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.





## ఆరోగ్య ప్రమాణాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు కృషిచేయాలి

-జిల్లాలో ఎక్కడ ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలి

-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆరోగ్య ప్రమాణాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లాలోని వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.శనివారం సాయంత్రం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఏఎన్‌సి కేసుల రిజిస్ట్రేషన్, వ్యాక్సినేషన్, ఇమ్యునైజేషన్ మరియు మలేరియా డెంగ్యూ కేసులు తదితర విషయాలపై సమీక్షించి చేసి వైద్యశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రసూతి సమయంలో జాగ్రత్తలను తెలియజేస్తూ జిల్లాలోని పిహెచ్‌సి నందు ప్రస్తుత మరణాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సరిపడ మందులను సకాలంలో అందించి ఏఎన్ఎంలు క్షేత్ర మిగతా 2లో

సూర్య www.suryaa.com



## టిడిపితోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి

(మొదటి పేజీ తరువాయి)పర్వీన్ తాజ్,రాష్ట్ర స్వచ్ఛ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బేగం,సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు,మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షుబ్లి,మైనార్టీ నాయకులు కడప సలా హుద్దీన్,నజీర్, ఇంతియాజ్,సయ్యద్ భాష, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం గిరిజమ్మ వీధికి చెందిన పోకల రామకృష్ణ గారికి రూ. 1,10,000/- చెక్కును వారి ఇంటి వద్ద ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. అరవ శ్రీధర్ గారు మాట్లాడుతూ "ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలు ఆర్థిక భారం నుంచి బయటపడుతున్నాయి. ప్రతి అర్హుడి విన్నపం ప్రభుత్వానికి చేరేలా, సహాయం త్వరగా అందేలా మా తరపున నిరంతరం ప్రయత్నం కొనసాగుతోంది. అని అన్నారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది కష్టకాలంలో ప్రజలకు ధైర్యం ఇచ్చే గొప్ప పథకం. సాధారణ కుటుంబాలకు ఇది నిజమైన భరోసా. నాయకులుగా ప్రజల వద్దకి వెళ్లి ఈ సహాయాన్ని అందించడం మా బాధ్యత మాత్రమే కాదు, గౌరవం కూడా. ప్రభుత్వ సంక్షేమం ప్రతి ఇంటికి చేరేలా నిరంతరం శ్రద్ధ తీసుకుంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర , కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ బాలరాజును సత్కరించిన శ్రీశైలం చైర్మన్



**రాజంపేట, మేజర్ న్యూస్:** ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన డాక్టర్ సంగరాజు బాలరాజుని శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు శాలువాతో సత్కరించి స్వామివారి వస్త్రము ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సర కాలంలో ప్రజలకు మరింత ఐఎంఏ ద్వారా ఎక్కువ సేవలు అందించాలని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ అగర్వాల్ , ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి , ఇతర కమిటీ సభ్యులు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త గోసల శేఖర్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం

### -మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బాలాజీ నగర్ కు చెందిన టిడిపి కార్యకర్త గోసల శేఖర్ శనివారం గుండెపోటుతో మరణించారు. అయితే సీనియర్ టీడీపీ కార్యకర్త గోసల శేఖర్ మృతి చెందడం పార్టీకి తీరని లోటని మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోసల శేఖర్ మృతికి సంతాపంగా ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి అంత్యక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు తన వంతుగా 5000 రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఉన్నారు.

## ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉన్న అనుభవంతో సమర్థవంతంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని, వైకాపా దుష్ప్రచారాలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని, వైకాపా ప్రభుత్వ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది. అయినప్పటికీ చంద్రబాబుకి ఉన్న అపార అనుభవంతో సమర్థవంతంగా అభివృద్ధిలో పరుగులు తీస్తున్నామని చమర్తి తెలియజేశారు.అదేవిధంగా గత పాలకులు 1000 పెంచడానికి ఐదు సంవత్సరాలు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 1000 రూపాయలు పెంచిందని, వృద్ధులకు 4,000 వికలాంగులకు 6,000, మంచానికే పరిమితమైన వికలాంగులకు ?15,000 అందిస్తున్నామని. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ విధంగా పెన్షన్లు అందించడం లేదన్నారు.అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం,ఉచిత గ్యాస్‌సిలిండర్లు, ఉచితబస్సు పథకాలను అందిస్తున్నామని ఈసందర్భంగా అయన పేర్కొన్నారు. అలాగే కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పిస్తుందని, టిడిపిని నమ్ముకుని ఉన్నవారికి కచ్చితంగా సముచిత స్థానం లభిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు, పార్లమెంటు నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,అన్ని మండలాల క్లస్టర్, యూనిట్,గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రమాణాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు కృషిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)స్థాయిలోని మెడికల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.రక్తహీనత,ఏఎన్సి కేసుల రిజిస్ట్రేషన్, వ్యాక్సినేషన్, తల్లి పిల్లల నమోదు ప్రక్రియ, ఈ ఆశ తదితర అన్ని పారామీటర్లలో జిల్లా పురోగతి సాధించేందుకు జిల్లా మండల స్థాయి అధికారులు నేత్ర స్థాయిలోని ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సచివాలయ ఉద్యోగులతో సమన్వయం కలిసి పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వైద్యఆరోగ్యశాఖ ముఖ్యమైనదని ఈ శాఖలోని అధికారులు అందరూ క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు కృషిచేయాలన్నారు.మలేరియా, డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్న హాట్ స్పాట్లను గుర్తించి నివారణకు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఏఎన్ఎంలు తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ,అడిషనల్ డీఎంహెచ్ఓ, డిఐఓ, పిఓ ఎన్సిడి, డిపిఎం, ఎస్ఓ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిపై చేయడం పైబగ్గుమన్న కార్మిక సంఘాలు



**పీలేరు మేజర్ న్యూస్:** 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నాటి నుంచి నేటి వరకు కార్మిక ఉద్యోగులకు రక్షణగా ఉన్న చట్టాలను తొలగించి వాటి ఫలాలను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అనేకమార్లు అనేక రూపాల్లో ప్రయత్నించగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కోట్లదిమంది కార్మికులు వీధుల్లోకి వచ్చి ఆరు ఏడు సార్లు దేశం యొక్క సమ్మె చేయడంతో తొలగిన కేంద్ర ప్రభుత్వం నిన్నటికి నిన్న లేబర్ కొడుకు చేయడానికి కార్మిక సంఘాలు మండిపడ్డాయి. సిఐటియూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం పీలేరు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో లేబర్ కోసం రద్దు చేయాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సందర్భంగా వెంకట రామయ్య గారు మాట్లాడుతూ కార్పొరేట్లకు లాభాలు తెచ్చి పెట్టేందుకు కార్మికులు నడ్డి విరిచి ఉద్యోగ భద్రత లేకుండా పని గంటలు పెంచి శారీరక మానసిక శ్రమ పెంచి సమాజంలో అసమానతలు సృష్టించడానికి ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు. లేబర్ కోడ్ల మీద నోటిపై చేయడంతో కార్మికులకు సామాజిక భద్రతతో పాటు పేదరికం నిరుద్యోగం ఆకలిచావులు పెరుగుతాయని ఆరోపించారు. బీజేపీ తెస్తున్న లేబర్ కోడ్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా బలపరచడం దుర్మార్గం అని తెలిపారు ఎన్నికలకు ముందు కార్మికుల సంక్షేమ ధ్యేయమంటూ ఎన్నికల తర్వాత కార్మికులకు నష్టదాయకమైనటువంటి పనులు చేపట్టడం బాధాకరమన్నారు . సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న నిబంధన కూడా గాలికి వదిలేయడం కమిషన్ల కొరకు కార్పొరేట్లకు జపం చేయడం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మానుకోకపోతే వచ్చేకాలంలో కార్మిక సంఘాల ప్రజానీకాన్నికూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఓడించడానికి రాజకీయ కర్తవ్యంతీసుకుంటామని హెచ్చరించారు.పీలేరు అధ్యక్షులు బివి రమణ ప్రధాన కార్యదర్శి ఓబులయ్య కోశాధికారి బి నాగార్జున పులి రెడ్డప్ప డి రమేష్,ఎస్ మస్తాన్ కంప్యూటర్ వెంకటరమణ ఎల్లయ్య నాగమ్మ నజీర్ కార్మికులందరూ పాల్గొన్నారు

## విజయభాస్కర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**సంబేపల్లి మేజర్ న్యూస్:** టిడిపి కార్యకర్త కేతం రెడ్డి విజయభాస్కర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించిన టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.శనివారం గుట్టపల్లె గ్రామం లో ఆకస్మిక మరణం పొందిన విజయ భాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నప్ప రెడ్డప్ప రెడ్డి, రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు, మెకానిక్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినవి

**గుండ్లూరి రమాదేవి భర్త గుండ్లూరి ఆదినారాయణ డోర్ నెం: 53/189-46 సరస్వతి నగర్, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా A.P. 516269, గుండ్లూరి రమాదేవి అనే పేరుగల పాస్ పోర్ట్ నెంబర్ M 9640696 గల పాస్ పోర్ట్ రాయచోటి నుండి కడపకు పోవుటకు రాయచోటి బస్టాండ్ లో ఉండగా రాయచోటి బస్టాండ్‌లో నా పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు. ఫోన్ నెం. 7780447973**

# నేడు జిల్లా వ్యాప్తంగా శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలు

### -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** ఈనెల 23న అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా భగవాన్ శ్రీసత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీసత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి, నియోజకవర్గ మరియు మండల స్థాయిలలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధుల నేతృత్వంలో సత్య సాయి బాబా భక్తులు ఎన్జీవోల సమన్వయంతో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. జిల్లా మరియు మండల స్థాయి అధికారులకు ఈ వేడుకల నిర్వహణపై తగిన ఆదేశాలు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు.

# చట్టాలపై ప్రజలకు అవగాహన తప్పనిసరి ఉండాలి

### -పచ్చని పల్లెల్లో అసాంఘిక కార్యకలాపాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### -రైల్వే కోడూర్ రూరల్ సీఐ డీ శ్రీనివాసులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** చట్టాలపై ప్రజలకు అవగాహన తప్పనిసరి ఉండాలని పచ్చని పల్లెల్లో చిచ్చులేపేలా సాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని నూతనంగా సిఐ గా బాధ్యతలు తీసుకున్న డి శ్రీనివాసులు, వెల్లడించారు. శనివారం, పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన అవసరమన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం అన్నారు. వారి ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు ఆ బాధను తల్లిదండ్రులు అనుభవించాల్సి వస్తుందని గుర్తు చేశారు. పచ్చని పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండాలి తప్ప అసాంఘిక కార్యకలాపాలతో చేపడితే అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పేకాట, కోడి పందాలు, గంజాయి, నాటు సారా, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. గ్రామాలలో అటువంటివి ఏవైనా ప్రజల దృష్టికి వచ్చినప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని పోలీసులకు సమాచారం అందించే సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# స్మశాన వాటిక కబ్జా చేసిన కబ్జాదారులు పై చర్యలు తీసుకోండి



**కలకడ, మేజర్ న్యూస్:** కలకడ మండలం కోన గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 394 లో ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికను ఒక ప్రైవేట్ వ్యక్తి కబ్జా చేసి తన పొలానికి దారి వేశారని గత నెల జిల్లాలో జరిగిన డీవీఎంసీ సమావేశంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియజేయడంతో కలెక్టర్ గారు వెంటనే స్పందించి కబ్జాకు గురైన ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికకు హద్దులు చూపించాలని కలకడ మండల తహసిల్దార్ కు ఆదేశించడంతో తక్షణమే తహసీల్దారు మండల సర్వేయర్ దేవి నీ సంఘటన స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించడంతో ఈరోజు మండల సర్వే దేవి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులతో కలిసి కోన పంచాయితీ ఎస్సీ కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటికను పరిశీలించడం జరిగిందని అందులో కొంత కబ్జాకు గురైందని త్వరలో ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికను సర్వే చేసి హద్దులు చూపిస్తామని తహసిల్దార్ దేవి తెలిపారు. పాలకుంటని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామకృష్ణ, కలకడ మండల తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు రామాంజులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ శత జయంతి వేడుకలను నవంబర్ 23 (నేడు ఆదివారం) ఎంపీడీవో కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. శత జయంతి వేడుకలకు మండల అధ్యక్షులు, జడ్పిటిసి ,ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు. పుట్టపర్తి సత్య సాయిబాబా భక్తులు కానీ జయంతి ఉత్సవంలో పాల్గొనాలని తెలిపారు.






# శ్రీ సాయిలో జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** రాయచోటి లోని శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో శనివారం నాడు జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా శక్తీకరణ, భద్రత, నైతిక విలువలు వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థ ఎన్ఎస్ఎస్ విభాగం మరియు మహిళా సెల్ సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టి. చైతన్య, ప్రాజెక్ట్ అసోసియేట్ ఉమెన్ స్టడీ సెంటర్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, విద్యార్థులతో మాట్లాడుతూ, లింగ అసమానతలు ఇంకా చాలాచోట్ల కనిపిస్తున్నాయని, వాటిని తొలగించడానికి విద్యార్థులే ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి తన కుటుంబం, కళాశాల, సమాజంలో సమానత్వ భావనను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మార్పు వస్తుందని వివరించారు. విద్యార్థుల్లో సున్నిత భావన పెంపొందించడం ప్రస్తుతం అత్యంత ముఖ్యమైందని చెప్పారు. డాక్టర్ ఉమాదేవి అసోసియేట్ ప్రొఫెసర్ ఉమెన్ స్టడీ సెంటర్ పద్మావతి యూనివర్సిటీ మాట్లాడుతూ మహిళా పురుషుల పట్ల సమాన గౌరవం, మర్యాద, సానుభూతి వంటి లక్షణాలు సమాజ పురోగతికి పునాదులు అవుతాయని తెలిపారు. జెండర్ బైయస్, హరాస్మెంట్, డిస్క్రిమినేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు జాగ్రత్తగా నిలబడాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తన ప్రసంగంలో జెండర్ సెన్సిటైజేషన్ యొక్క మానసిక కోణాలను వివరించారు. సామాజిక మాధ్యమాలు, సినిమాలు, కుటుంబ వాతావరణం మన భావజాలాన్ని ప్రభావితం చేస్తాయని, అవగాహన లేనప్పుడు చిన్న చిన్న భావభేదాలే పెద్ద సమస్యలకు దారి తీస్తాయని చెప్పారు. మహిళల పట్ల కావాల్సిన గౌరవం, భద్రత, నైతిక ప్రవర్తన గురించి విద్యార్థుల్లో అవగాహన కలిగించారు. విద్యార్థులు అకాడమిక్‌గా మాత్రమే కాకుండా నీతిగా, విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా గౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. రెడ్డయ్య మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యతను పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఉమెన్ స్టడీ సెంటర్ డాక్టర్ ఇంద్రాణి, విభాగాధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తకోడూరు గంగమ్మ తల్లిని దర్శించుకున్న ముక్కా సాయి వికాస్ రెడ్డి





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణ ఆవరణ ఉన్నటువంటి కొత్త కోడూరు గ్రామ ప్రజలు ఆహ్వానం శ్రీశ్రీ శ్రీ గంగమ్మ తల్లి 4వ వార్షికోత్సవ కార్యక్రమనికి విచ్చేసి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అనంతరం ప్రజలు, ఆలయ కమిటీ సాయి వికాస్ రెడ్డి ని సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు పాల్గొన్నారు.

# తన భూమిని ఆక్రమించుకునేందుకు దాయాదుల కుట్రలు

### - తన భర్త,కుమారుడిని కోల్పోయానని బాధితురాలి ఆవేదన
### - అధికారులు చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదని వెల్లడి
### - మద్దతు తెలిపిన జనసేన నాయకులు రాయల్ గణి,చక్రి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తన భూమిని కాజేయాలని దాయాదులు కుట్రలు పన్నుతున్నారని ములకలచెరువు మండలం,దేవుళచెరువుకు చెందిన రెడ్డెం లక్ష్మీదేవి ఆరోపించారు. శనివారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ గోడును విన్నవించుకుంది. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ తన భర్త రెడ్డెం రామిరెడ్డికి పూర్వీకుల నుండి సంక్రమించిన సర్వే నెంబర్ – 225లోని 1.21 ఎకరాలు భూమిపై దాయాదుల కన్నుపడిందని,ఇదే క్రమంలో తన భర్త రామిరెడ్డి,కుమారుడు మోహన్ రెడ్డిలను కోల్పోవడం జరిగిందని రోధించింది. అయితే తన భూమిని కాపాడుకోవడం కోసం అధికారులు,పోలీసులు చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. బాధితురాలికి ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ నాయకులు రాయల్ గణి నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో భూకబ్జాలు మితిమీరి పోయాయన్నారు. ఖాళీ స్థలం కనపదినా,ఖాళీ భూమి కనబడిన కబ్జా చేయడమే కబ్జాదారుల పని అన్నారు. రెడ్డెం లక్ష్మీదేవి తన సొంత భూమికి సంబంధించిన పత్రాలు కోసం కాళ్లరిగేలా తిరిగిన న్యాయం జరగకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎన్ఎంపై 202511191025 ద్వారా అర్జీ సమర్పించింది. ఆమె సమస్యపై ములకలచెరువు సిఐని విచారణ జరపాలని ఆదేశించినప్పటికీ,ఎటువంటి స్పందన లేదన్నారు. సంవత్సరం క్రితం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైల్స్ దగ్ధమయ్యాయని,అందులో ఎంతోమంది పేదవారికి చెందిన భూముల పత్రాలు కాలిపోయాయన్నారు. దేశంలోనే అతిపెద్ద రెవెన్యూ డివిజనుగా మదనపల్లి పేరు ప్రఖ్యాతి గడించిందని,అదే తరహాలో ఈ ప్రాంతంలో కబ్జాలు సైతం పెరిగిపోయాయన్నారు. పేదల భూములను,ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఒకరిద్దరిని అలా శిక్షిస్తే కబ్జాలకు చేసే వారికి భయం పుట్టుకొస్తుందన్నారు. ఇప్పటికైనా ఎవరూ లేని రెడ్డెం లక్ష్మీదేవి పరిస్థితిని అర్థం చేసుకుని కలెక్టర్,సబ్ కలెక్టర్,రెవెన్యూ అధికారులు,పోలీసు అధికారులు ఆమె భూమికి సంబంధించిన రికార్డులు అందజేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు జనసేన తరఫున పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చక్రి పాల్గొన్నారు.



# శ్రీ సాయిలో జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** రాయచోటి లోనిశ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో శనివారం నాడు జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా శక్తీకరణ, భద్రత, నైతిక విలువలు వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొంది ంచడానికి ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థ ఎన్ఎస్‌ఎస్‌విభాగం మరియు మహిళా సెల్ సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టి. చైతన్య, ప్రాజెక్ట్ అసోసియేట్ ఉమెన్ స్టడీ సెంటర్, శ్రీ పద్మావతి మహిళావిశ్వవిద్యాలయం, విద్యార్థులతో మాట్లాడుతూ, లింగ అసమానతలు ఇంకా చాలాచోట్ల కనిపిస్తున్నాయని, వాటిని తొలగించడానికి విద్యార్థులే ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి తన కుటుంబం, కళాశాల, సమాజంలో సమానత్వ భావనను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మార్పు వస్తుందని వివరించారు. విద్యార్థుల్లో సున్నిత భావన పెంపొందించడం ప్రస్తుతం అత్యంత ముఖ్యమైందని చెప్పారు. డాక్టర్ ఉమాదేవి అసోసియేట్ ప్రొఫెసర్ ఉమెన్ స్టడీ సెంటర్ పద్మావతి యూనివర్సిటీ మాట్లాడుతూ మహిళాపురుషుల పట్ల సమాన గౌరవం, మర్యాద, సానుభూతి వంటి లక్షణాలు సమాజ పురోగతికి పునాదులు అవుతాయని తెలిపారు. జెండర్ బైయస్,హరాస్మెంట్, డిస్క్రిమినేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులుజాగ్రత్తగానిలబడాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తన ప్రసంగంలో జెండర్ సెన్సిటైజేషన్ యొక్క మానసిక కోణాలను వివ రించారు. సామాజిక మాధ్యమాలు, సినిమాలు, కుటుంబవాతా వరణం మన భావజాలాన్ని ప్రభా వితం చేస్తాయని, అవగాహన లేనప్పుడు చిన్న చిన్నభావభేదాలే పెద్ద సమస్యలకు దారి తీస్తాయని చెప్పారు. మహిళల పట్ల కావాల్సిన గౌరవం, భద్రత, నైతిక ప్రవర్తన గురించి విద్యార్థుల్లో అవగాహన కలిగించారు. విద్యార్థులు అకాడమిక్‌గా మాత్రమే కాకుండా నీతిగా, విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆశాభావంవ్యక్తంచేశారు.మహిళాగౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని చెప్పారు.



# వెంకటేశ్వరుడికి అభిషేకం



**వీరబల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోనిమట్లి పంచాయతీ వడ్డేపల్లిలో వెలసిఉన్న వెంకటేశ్వర స్వామిఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చక పూజారి నరసింహులు శనివారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చన పూజలు చేసి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. ఆలయప్రాంగణంలో ఉన్న ఆంజనేయ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు ప్రదక్షిణలు చేశారు.

# ఆపదలో స్వీయ సంరక్షణ ప్రతి ఒక్కరికీ అవసరం



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ఆపదలో స్వీయ సంరక్షణ ప్రతి ఒక్కరికీ అవసరమని హెడ్మాస్టర్ కే. భారతి అన్నారు. రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పి.యం.శ్రీ ఎస్. జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌కే.భారతి ఆధ్వర్యంలో శనివారం బాలికలకు స్వీయ సంరక్షణ(సెల్ఫ్ డిఫెన్స్) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరాటే, టైక్వాండో వంటి యుద్ధ కళలు శారీరక శిక్షణ, మానసిక క్రమశిక్షణ మరియు స్వీయ సంరక్షణ నైపుణ్యాలను అందిస్తాయన్నారు.ఒక వ్యక్తి తనకు లేదా ఇతరులకు హాని జరగకుండా తనను తాను రక్షించుకోవడానికి ఇవి ఉపయోగ పడతా యని అన్నారు.ఈ సందర్భంగా బాలికలకు టైక్వాండో శిక్షకులు మనోజ్ కుమార్,ఐశ్వర్య సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులుమొలకఓబులేసు,పుత్త జనార్ధన్,పారా శ్రీరాములు, బి.శేషగిరి,ఎస్వీరామరాజు,శివప్రసాద్‌గౌడ్,యస్. ప్రభాకర్ రావు,విజయ బాస్కర్,అనిల్ కుమార్, యన్.రాజయ్య,అమరావతి, సువర్ణ సుందరి, మధుర వాణి,దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్ తదితరులు అభినందించారు.



# పచ్చదనం పరిశుభ్రమైన గ్రామంపై శిక్షణ కార్యక్రమం



**సంబేపల్లి, మేజర్‌న్యూస్** : గ్రామాలలో పచ్చదనాన్నిపెంచి పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దాలనే ముఖ్య ఉద్దేశంతో శనివారం సంబేపల్లి మండల ప్రజా పరిషత్ సభా భవనం నందు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత పై వివోఏఎస్, ఎస్ హెచ్ జి సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే మన అందరి పాత్ర ఎంతో అవసరం అన్నారు. ఎస్ హెచ్ జి సభ్యులు పచ్చదనం పరిశుభ్రత పై తమ పరిధిలోని డ్వాక్రా గ్రూప్ సభ్యులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు .ప్రతి ఒక్కరూ కనీసం పది మొక్కలు నాటేలా ప్రోత్సహించాలన్నారు. వీధుల్లో చెత్తాచెదాలన్ని వేయకుండా పరిశుభ్రమైన గ్రామంగా అభివృద్ధి చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఇండ్లలోని చెత్తను చెత్త బండి వచ్చినప్పుడు మాత్రమే వేయాలని వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దెల ప్రజలను ప్రోత్సహించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీల్, ఏపీవో రెడ్డి జవహర్, ఎస్ హెచ్ జి సభ్యులు, వివోఏ ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన



**– జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ మధుసూదన్**

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ మధుసూదన్ అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని శ్రీనివాస ఐటిఐలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మద్యపానం దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరిండెంట్ మధుసూదన్ మాట్లాడుతూ మద్యపానం వల్ల కాలేయ సంబంధ వ్యాధులు, గుండె జబ్బులు, వివిధ రకాల క్యాన్సర్లు మానసిక ఆందోళన, ఒత్తిడి, నరాల బలహీనత లాంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. మద్యపాన వ్యసనం వ్యక్తి మాత్రమే కాకుండా కుటుంబం మొత్తాన్ని ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీస్తుందని ఆయన చెప్పారు. వ్యసనం నుండి బయటపడాలని కోరుకునే వారు ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న డీ–అడిక్షన్ సెంటర్లలో చేరితే పూర్తి సహాయం అందించబడుతుందని వివరించారు. అనంతరం డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడుస్నేహాలు,దురాలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలుజీవితాన్నినాశనం చేస్తాయని హెచ్చరించారు. వినోదం కోసం ప్రారంభమయ్యే అలవాటు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేసే పరిస్థితులుఉంటాయనిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ గురుప్రసాద్, సిబ్బంది, డైట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, శ్రీనివాస ఐటిఐ ప్రిన్సిపాల్ రామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి



**పీలేరు మేజర్ న్యూస్ :** అదనపు జిల్లా కోర్టు హాలునందుశనివారంసాయంత్రం 3.00 గంటలకుపోలీస్ అధికారులతో మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం డిసెంబర్ 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశించుకుని ఇప్పటినుండి క్రిమినల్ కాంపౌండ్ కేసులు, మ్యాట్రిమోనియల్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, మోటార్ వాహన కేసులు, ఎన్ ఐ యాక్ట్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,ఎక్సైజ్‌కేసులు,బ్యాంకుకేసులు బిఎస్ఎంఎల్ కేసులు, సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కేసులను కూడా రాజి చేసుకోవచ్చని, ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మొదలైన కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. రాజీకి పొదగిన కేసులను లోక్ అదాలత్ పరిష్కరించుకోవచ్చనితెలియజేశారు. కక్షిదారులు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పకుండాతీసుకొనిరావాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీ జియావుద్దీన్ షేక్, ఏపీపీ శారద, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, కోర్టు లైసెనింగ్ ఆఫీసర్, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 3 నెబులైజేషన్ మిషన్‌లు అందజేత

**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం సూపరిండెంట్ డా.లక్ష్మి ప్రసాద్**

**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్** : లయన్స్ క్లబ్ ఆప్ రాయచోటి ఆధ్వర్యంలో శనివారం నాడు రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్ చంద్ ఆర్థిక సహాయంతో మూడు నెబులైజేషన్ మిషన్లను హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ కి అందజేయడం జరిగిందని అధ్యక్షుడులయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెబులైజేషన్ మిషన్ కొరత ఉన్నందున నా వంతుగా మూడు నెబులైజేషన్‌మిషన్లనుఅందజేయడంజరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మదనపల్లెలో ఘనంగా లాక్మీ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభం

■ హాజరైన మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా ■ ఘనస్వాగతం పలికిన యాజమానులు వెంకటేష్ బాబు,సౌజన్య



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో అధునాతన హంగులతో లాక్మీ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభించబడింది. శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాలుముఖ్యఅతిథులుగాహాజరయ్యారు. ముందుగాఅతిథులకు అకాడమీ నిర్వాహకులు సత్రపాల వెంకటేష్ బాబు,సౌజన్యలు అపూర్వ స్వాగతం పలికిశాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు మాట్లాడుతూ బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ వంటి నగరాల వినూత్నమైన బ్యూటీషియన్ కోర్సులు నేర్చుకునే యువతీ యువకులకు లాక్మి అకాడమీ చక్కని వేదిక అన్నారు.ఈ అకాడమీని ఏర్పాటు చేసిన వెంకటేష్ బాబు,సౌజన్యలను అభినందిస్తున్నా మన్నారు. అకాడమీలో శిక్షణ తీసుకుంటే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ఈ అవకాశాన్ని మదనపల్లి పరిసర ప్రాంతాలు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం అకాడమీ నిర్వహకులు వెంకటేష్ బాబు, సౌజన్యలు మాట్లాడుతూ బ్యూటీ మరియు మేకప్ విభాగాలలో ఆసక్తి ఉన్నవారికి టాప్ మేకప్ ఆర్టిస్ట్ తో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇందులో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఇంటర్నషిప్స్,ప్లేస్మెంట్స్ లభించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.టాలెంటుని ప్రొఫెషనల్ కెరియరుగా మలుచుకునేందుకు ఇది గొప్ప అవకాశమన్నారు.మేకప్,స్కిన్,హెయిర్,కాస్మోటాలాజీ వంటి స్పెషలైజేషన్ కోర్సులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.రూ.10 వేల నుండి కోర్సులుప్రారంభమవుతాయని,అకాడమీ ప్రారంభోత్సవ ఆఫరుగా కోర్సులపై 40% శాతం రాయితీ అందిస్తున్నట్లు వెల్లడించారు.మరిన్ని వివరాలకు అనిబిసెంట్ కూడలి,బెంగళూరు రోడ్డులోని లాక్మీ అకాడమీ,9992229149 అనే మొబైల్ నెంబరును సంప్రదించాలని కోరారు.మా ఆహ్వానం మేరకు హాజరైనమంత్రి,ఎమ్మెల్యేలకుకృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విఎస్ఆర్ గ్రాండ్స్ అధినేత సుధాకర్ రెడ్డి,టిడిపి నాయకులు మండిపల్లి మధుసూదన్ రెడ్డి,తమ్మిశెట్టి రామకృష్ణ, బాలమాలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు గురైన బాధితురాలిని పరామర్శించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులువారిపల్లి మండలం పున్నటివారిపల్లి అరుంధతి వాడకు చెందిన గొడుగులూరు గౌరమ్మ పొలం లో గొర్రెలు మేపుతుండగా పిడుగుపాటుకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి యువనాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి, వారికీ వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం చేశారు, అలాగే వైద్యులను కలిసి మెరుగైన సేవలు అందించాలని,ఏదైనా సహాయం కావాలంటే తమని సంప్రదించాలని పేర్కొన్నారు. బాధితురాలి వైద్యం పూర్తయివరకు మీము అండగా ఉంటాం అనిధైర్యంచెప్పారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# మిట్స్‌లో వ్యాల్యూ చైన్ ఆక్టివిటీస్ ఎగ్జిబిషన్ అనే అంశం అవగాహన



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ నందు మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం వారు ఇంటర్ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో వ్యాల్యూ చైన్ ఆక్టివిటీస్ ఎగ్జిబిషన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీమంత బసు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక వస్తువును మార్కెట్లోకి తీసుకురావడంలో నాణ్యత,ధర, వినియోగదారునికి చేరే వేగం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఈ నేపథ్యంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి తీసుకోవలసిన నూతన వ్యాపార పద్ధతులు మరియు వ్యూహాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. పరిశ్రమ స్థాపనకు అవసరమైన ముడిసరుకు లభ్యత,తయారీ ప్రక్రియ,తీసుకోవలసిన జాగ్రత్తలు, మార్కెట్ అవసరాలు,అమ్మకాల వ్యూహాలు వంటి విషయాలను చిత్రాలు మరియు మోడళ్ల ద్వారా విద్యార్థులు వివరించారు.డైరీ, సిమెంట్, పెట్రోలియం,ఆయిల్,జ్యువెలరీ,టెక్స్టైల్,పేపర్,టీ వంటి ఎనిమిదిపరిశ్రమలఆధారంగావాల్యూ చైన్ ప్రాసెస్ ను ప్రదర్శించారు.అదేవిధంగా కొత్త పరిశ్ర మలు ఏర్పాటు చేయడంలో ఉపయోగపడే ఆధునిక సాంకేతికపద్ధతులపైకూడా అవగాహన పొందారు. డీన్ స్కూల్ ఆఫ్ మానేజ్మెంట్,డాక్టర్ భానుశ్రీ రెడ్డి మాట్లాడుతూవాల్యూచైన్ప్రాసెస్ వంటి మెళకువలు ద్వారా విద్యార్థులు వ్యాపారవేతలుగా స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.వి.గీతాదేవి,ఐఐసి కో-ఆర్డినేటర్ డాక్టర్ అరుళ్ కుమార్,డాక్టర్ ఈ.జ్ఞానప్రసూన,శ్రీకాంత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి శంకుస్థాపన

98 లక్షల వ్యయంతో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రిన్సిపల్ సెకరిట్రీ హరిజవహర్ లాల్

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** మండల పరిధి అరవీడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రభుత్వం ఆమోదించిన రూ.98 లక్షల వ్యయంతో ఆలయ పునః నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ హరి జవహర్ లాల్ (ఐఏఎస్),మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడురాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిచేతులమీదుగాభూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి,భక్తుల సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పునర్నిర్మాణం పూర్తి అయ్యే సరికి ఆలయం మరింత వైభవంగా మారి భక్తులకుఅన్ని సదుపాయాలతో అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్,స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.





# సావిత్రమ్మ హత్య కేసులో ప్రియుడే నిందితుడు

■ నమ్మించి హతమార్చిన మంజునాథ్ ■ వివరాలు వెల్లడించిన డిఎస్పీ మహేంద్ర




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రియుడే కాల యముడయ్యాడు.ఐదేళ్లపాటు సహజీవనం చేసిన మనిషిని అంతమొందించాడు.ఆఖరికి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు.శనివారం హత్య కేసులో నిందితున్ని తాలూకా పోలీసులు అరెస్టుచేసిరిమాండుకు తరలించారు.ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర,సిఐ కళా వెంకటరమణలు మాట్లాడుతూ మదనపల్లె మండలం,సిటిఎం పంచాయతీ పాకాలమంద వీధిలో నివాసముంటున్న లేట్ అర్జునరావు భార్య సావిత్రమ్మ అలియాస్ బుజ్జమ్మ (45) బంధువులతో కలిసి వీధి నాటకాలకు వెళ్ళేది.ఖాళీ సమయాలలో భవన నిర్మాణ పనులకు వెళ్లి జీవనం సాగించేది.ఈ క్రమంలో చిన్నాయనచెరువుపల్లెకు చెందిన మంజునాథ్ అనే మేస్త్రీతో పరిచయం ఏర్పడడంతో అక్రమ సంబంధానికి దారితీసింది.ఇదిలా ఉండగా గత కొంతకాలంగా అతని వద్ద పనులు మానేసి మరో మేస్త్రీ వద్దకు పనులకు వెళ్తోంది.దీంతో మంజునాథ్ అనుమానించి ఆమెపై కక్ష పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలో 16వ తేదీ రాత్రి పాకాలమంద వీధికి దగ్గరలో ఉన్న బీడు భూమి వద్దకు సావిత్రమ్మను రమ్మని ఫోను చేశాడు.దీంతో రాత్రి 10 గంటలకు ఆ బీడు భూముల్లోకి వెళ్ళగా, ఆమెతో ఘర్షణపడి ఆమె మెడకు ఉన్న టవల్ నే ఉరితాడుగా మార్చి ఆ టవలుతో గొంతుకు బిగించి హత్య చేసి పరారయ్యాడు.దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దీంతో నిందితుని కోసం గాలింపు చేపట్టారు.వారం రోజుల వ్యవధిలోనే నిందితుడు మంజునాథను పట్టుకుని,అరెస్టు చేశారు.అతని వద్ద నుంచి ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ఫోనును స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో చాకచక్యాన్ని ప్రదర్శించి నిందితున్ని పట్టుకున్న సిఐ కళా వెంకటరమణ,వన్ టౌన్ ఎస్ఐ అన్సర్ బాషాను డిఎస్పీ అభినందించారు.

# బేస్ బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన ఎస్ వి కళాశాల విద్యార్థిని సాహితి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక ఎస్వీ కళాశాలలో రెండవ సంవత్సరం బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని యు.సాహితి రాష్ట్ర బేస్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరులో ఈనెల 15, 16, 17 తేదీలలో రైల్వే కోడూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బేస్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని యు.సాహితి జనవరి మొదటి వారం ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటుందని ఎస్వీ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ ఎస్. వసుంధర మరియు పిఇటి పుల్లారావు తెలియజేశారు.



# భోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు అంకమ్మ నగర్‌కు చెందిన నాగరాజు,జ్యోతి లా కుమార్తే షానవిక పుట్టినా రోజు సందర్భంగా ఎవరైనా నిరుపేదలుఉంటె మావంతు సహాయ సహకారలు అందిస్తమణి మా బోలా శంకర్ సేవా సమితి ని కోరగా మేము మా సమస్త ద్వార శ్రీనివాసనగర్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మస్తానమ్మ అన్నేనిరూపెద మహిళాకు నాగరాజ జ్యోతి వారి కుమార్త్ ద్వారా భోలా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు. మండల నాగేంద్ర ద్వార నిత్య అవసరసరుకులు మరియు బియ్యము మస్తానమ్మకు గొప్ప మనసుతో పంపిని చెయ్యడం జరిగింది.అలాగే శానవిక కు పుట్టిన రోజుశుభాకాంక్షలుతెలియాచేస్తుఆబోలాశంకరుడు మంచి విద్యను ప్రసాధించలని కోరుకుంటుఅలాగే వారి కుటుంబనికి ఆ బోలా శంకర్ ని ఆస్విసులు యెల్లావేలలాఉండాల్నికోరుకుంటున్నాము, ఈకార్యక్రమములో పాల్గొన్నవారు భోళా శంకర్ సేవా సమితి సభ్యులు, చెన్నం శెట్టి .రమేష్ బాబు,వాస బాబు, భూంపల్లి,నాగరాజు, కోపల,శంకరయ్య, పెనుకొండ. సుబ్బరాయుడు ,చింతకాయల,నరసింహులుశేఖర్,బాబ్జీ, కె.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ అమలు ఉత్తర్వులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి




### ఏపీఎండిసి కార్మికులు సిఐటియు

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను అమలులోకితెస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీఎండిసీ కార్మికులు మంగంపేట ఏపీ ఎండిసీ ఆవరణంలో ధర్నా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు, ఏపీ ఎండిసీ, జేఏసీ పోరాట కన్వీనర్, ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల పోరాడే సాధించుకున్న, 29 కార్మిక చట్టాలను, నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పలుమార్లు సమ్మెలో నిరసనలు తెలియజేసిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనోటిఫికేషన్ విడుదల చేసింది అన్నారు. బీహార్ ఎన్నికల్లో బిజెపికి, మెజార్టీ వస్తానే, అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు, అనుకూలంగా, కార్మిక చట్టాలకు వలస పాలన బానిస చట్టాలను తీసుకొచ్చారన్నారు. పాత చట్టాలను ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్స్ తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వంచెబుతున్నదంతాపచ్చిఅబద్ధం అన్నారు. వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్స్ లో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను జోపించారు. అందులో భాగంగా ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకు మించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారు. అంటే 300లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు. ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం గా ఉపయోగపడుతుందన్నారు. పని గంటలు, ఎనిమిది గంటల నుండి, 12 గంటలకు పెంచడం, ఓటి రద్దు చేయడం, సమ్మె నోటీసు, 14 రోజుల నుండి 60 రోజుల ముందు ఇవ్వాలని చెప్పడం. సమ్మె హక్కును, నిర్వర్యం చేయడం. ఏడు మంది కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే, విధానం నుండి, 10 శాతం, లేదావందమందికి పెంచడం, ఫ్యాక్టరీల, తనిఖీ లేకపోవడం, ఫిక్షుడు టరుమ్స్ ఎంప్లాయ్మెంట్ , శాశ్వతంగా ఔట్సోర్స్ కార్మికులగా కొనసాగడం.ఇష్టానుసారం కార్మికులు తొలగించడం,యాజమాన్యలకు అనుకూలంగా మార్చాయనరు. అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘం సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తూ కార్మిక నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 29 కార్మికచట్టాలనుఅమలు చేయాలని కోరుతున్నాయి. లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎండిసి పోరాట యూనియన్ నాయకులు, పులగంట్ రమణయ్య హరికృష్ణ, బి హరి,సందీప్‌రెడ్డి,ఎంప్లాయిస్అండ్‌వర్కర్స్ యూనియన్‌నాయకులుఎం శ్రీనివాసులు, మావిళ్ళ రాధా, జి వెంకటేష్, త్రివేణి మైనింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, సురేంద్ర , విజయ్, పాల్గొన్నారు.

# గుంజల నదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

### పోస్టుమార్టం పోలీసుల పంచనామా



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : చిట్వేలి పట్టణం పక్కనే ఉన్న గుంజన నది ఒడ్డున గుర్తు తెలియనిఓ మహిళ మృతదేహం లభ్యమయింది. శనివారం ,ఉదయం స్థానికులు కొందరు అటువైపుగా వెళుతుండగా అక్కడున్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. హఠా ఉట్టి న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వంటిపై చర్మం పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో ఎక్కువ శాతం దుర్గంధం గుర్తుపట్టలేని స్థితిలో ఆ మహిళ మృతదేహాన్ని చూసి పూర్తిస్థాయిలో ముందుగా పరిశీలించారు. ఎటువంటి ఆధారాలు అక్కడ లభ్యం కాలేదు. సుమారు ఐదు రోజుల క్రితం మృతి చెందినట్లు అక్కడే పోస్టార్టం నిర్వహించిన వైద్యులు నిర్ధారించారు. నీరు ఎక్కువ తాగడం వలన గుంజల నదిలో చనిపోయినట్లు నిర్ధారించారు. గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కావడంతో పోలీసులు అక్కడే పంచనామా చేసి గుంజలనది ప్రక్క ఒడ్డున పూడ్చిపెట్టారు. ఇలాంటి సంఘటనలు ఇటు మధ్యకాలంలో మండలంలో చోటు చేసుకోవడంతో పోలీసులు ప్రత్యేక దృష్టితో ఇలాంటి వాటిపై దృష్టి పెట్టారు. ఏ ఎస్ ఐ వెంగయ్య, స్థానిక పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

# కేజీబీవీ స్కూలును సందర్శించిన ఎంపీడీవో

**చిన్నమండెం, మేజర్‌న్యూస్** : మండలంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల ఎంపీడీవో సందర్శించినట్లు ఎస్ ఓ తెలిపారు ఆయన స్కూల్లో విద్యార్థులతో సంప్రదించి హాస్టల్ వసతులు పాఠశాలలో విద్యాభ్యాసం లాంటివి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నాడు అలాగే ఎస్ ఓ దివ్య మరియు ఉపాధ్యాయులతో విద్యార్థినుల పరిస్థితులు అడిగి పాఠశాల యొక్క బాగోగులు వారిని అడిగి తెలుసుకున్నారు అనంతరం నార్త్ సైడ్ కాంపౌండ్ వాల్ పాఠశాలకు అత్యవసరమని ఆమె ఆమె తెలపడం జరిగినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ ఆదినారాయణ ఎస్ ఓ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న రచ్చబండకు విశేష స్పందన

### – ప్రజలతో మమేకం అవుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పీటీఎం మండలంలో ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న, రచ్చబండ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.ప్రజా సమస్యల తెలుసుకుంటూ వారితో ఎమ్మెల్యే మమేకమవుతున్నారు.ఈ పర్యటనలో భాగంగా అటుగా వెళ్తూ స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు బైపాస్ రోడ్ నందు బి.కొత్తకోట యువతతో ఎమ్మెల్యే మాట్లాడి కూటమి ప్రభుత్వం తీరును ఎండగట్టాలని,ప్రజలకు న్యాయం చేసే విధంగా అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.యువతతో కలిసి కాఫీ తాగుతూ స్థానిక యువతతో ముచ్చటించారు.అలాగే అటుగా వెళున్న స్కూల్ పిల్లలను ఎమ్మెల్యేని పలకరించారు. పిల్లలతో ఎమ్మెల్యే మాట్లాడితే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అర్థం చేసుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, సచివాలయ మాజీ కన్వీనర్ జి.చాంద్ బాషా,వైసిపి నాయకులు బీసీ కాలనీ బావజాన్,బాంబే మోదిన్, తుమ్మగింజలు జనార్ధన్,



సంపత్ కోట మొహమ్మద్ సాదిక్, ఎంపీపీ మహమ్మద్, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, సురేందర్, ఇంతియాజ్, పేటీఎం మంజు, సంకు సబ్జీ,బోయ వీధి మంజు, స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులను కించపరచే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



### – బ్రాహ్మణ సంఘ నాయకులు మునిగోటి శ్రీనివాసశర్మ ఆగ్రహం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : బ్రాహ్మణులను కించపరచడాన్ని ఖండిస్తున్నామని బ్రాహ్మణ సంఘ నాయకులు మునిగోటి శ్రీనివాస శర్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక చిప్పిలి శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో బ్రాహ్మణుడి వేషధారణపైన,పరమ పవిత్రమైన యజ్ఞోపవీతంపైన,కంచి కామకోటి పీఠంపైన నాస్తిక వాదం పేరుతో బ్రాహ్మణ సమాజాన్ని కించపరుస్తూ ఓ యూట్యూబ్ ఛానల్‌లో ఒక దుర్మార్గుడు చేసిన ప్రేలాపనలను ఖండిస్తూ వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూ ట్యూబ్ ఛానల్ నిర్వాహకులు కూడా ఇటువంటి వాటిని ప్రసారం చేసి భగవత్ సేవలో పూనీతులవు తున్న బ్రాహ్మణ సమాజాన్ని కించపరచడం తగదన్నారు.ఎంతో కఠినమైన నియమబద్ధమైన జీవనం కొనసాగిస్తూ సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాల వారికి అందిస్తూ జీవనం కొనసాగిస్తున్న వారిపైనా ఈనిందలు మోపడం దుర్మార్గం అన్నారు.సంస్కారం ఉంటే బ్రాహ్మణులను గౌరవించండి కానీ ఇలా కించపరచకండని హితవుపలికారు.బ్రాహ్మణులనుసమాజమే కాపాడుకోవాలనికోరారు.సామాజికంగా,రాజకీయంగా ఆర్థికంగాఅన్నిరకాలుగాచితికిపోయిన వర్గం ఈ రోజు సమాజంలోఏదైనాఉందిఅంటేఅది బ్రాహ్మణ వర్గమేనన్నారు.ఈసమావేశంలోఅక్షింతలకుమార స్వామి, అధ్యక్షుడు,వైద్యంరామకృష్ణశర్మలు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :**
రైల్వేకోడూరు:మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రాఘవరాజపురం గ్రామ పంచాయతీ హరిజనవాడ నందు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైష్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజారెడ్డి. ఈ కార్యక్రమంలో రాఘవరాజుపురం సర్పంచ్ ఆర్వి రమణ,వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు , జడ్పీటీసీ రత్నమ్మ, సిద్దయ్య,మాజీ మార్కెట్ చైర్మన్‌సుబ్బరామరాజు, సర్పంచులు హరికృష్ణ రెడ్డి, రామకృష్ణ , గోపి, దార్ల చంద్రశేఖర్, ఎంపీటీసీలు మహే శ్వర్ రెడ్డి, ,లత, ప్రతాప్ రెడ్డి, కొప్పల శంకరయ్య,ఇరగబోయిన నాగేశ్వరరావు, భూంపల్లి నాగరాజు, కృష్ణ రెడ్డి,బత్తల సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, రాజారావు, బత్తల మని,షఫీ ,శ్రీనివాసులురెడ్డి,అనిల్‌రెడ్డి,శ్రీరాములు, మహేష్, మనియాదవ్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత పార్టీ నేతలను విమర్శించడం మానైజం కాదు

▪ పార్టీ అభివృద్ధికి కట్టా దొరస్వామి నాయుడు విశేష కృషిచేశారు ▪ తెదేపా సీనియర్ నాయకులు సుధాకర్ నాయుడు,ఎస్.ఏ.మస్తాన్ స్పష్టం





**మదనపల్లె,మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ఏ ఒక్కరిని తాము విమర్శించమని మదనపల్లి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయ కులు మార్పురి సుధాకర్ నాయుడు,రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ మస్తాన్ తెలిపారు.శనివారం ఈ ఇద్దరి నేతలు వేరువేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మూడు రోజుల కిందట అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరిన తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సీడ్స్ మల్లికార్జున నాయుడుని పరామర్శించడం జరిగిందన్నారు.ఈ సమయంలో తాము టిడిపి నాయకులు కట్టా దొరస్వామి నాయుడుపైన విమర్శలు చేసినట్లు ఓ దినపత్రికలో వచ్చిన కథనం అసత్యమన్నారు.అసలు సీడ్స్ మల్లికార్జున నాయుడు వద్ద ఎలాంటి రాజకీయ విషయాలుచర్చించలేదని పేర్కొన్నారు.కట్టా దొర స్వామి నాయుడు టిడిపి బలోపేతం కోసం బాగా పనిచేశారని,ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తిరిగి కావాలని హెూమం సైతం నిర్వహించినట్లు కొనియాడారు.ఇలాంటి నాయ కుడిని తాము విమర్శించలేదని తెలియజేశారు. మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని వైద్యశాలకు వెళ్లాలని తాము మల్లికార్జున నాయుడుకు సూచిం చా మని తెలిపారు.చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కూడా ఈ సందర్భంగా స్పందించి ఫోనులో మల్లికార్జున నాయుడితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేలా తాను చర్యలు తీసుకుంటానని పేర్కొనడం జరిగిందని సుధాకర్ నాయుడు,ఎస్.ఏ మస్తాన్ స్పష్టం చేశారు.

# ఇండ్ల నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ సిగ్నల్

▪ సచివాలయాలలో జరగని పనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ▪ లబ్ధిదారులకు అందని ద్రాక్షలా తయారయింది గృహ నిర్మాణం



**చిట్వేలి మేజర్‌న్యూస్** : చిట్వేలి మండల వ్యాప్తంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 2014లో అందించిన సొంత గూడు నిర్మాణంలో ఇప్పటికీ చిట్వేలి మండలంలో 300 కు పైగా ఆగిపోయిన ఇండ్లు దర్శనమిస్తున్నాయి. వారికి నిధులు విడుదల చేయక ఆగిపోయి ఉన్న ఇండ్ల పరిస్థితి ఆ ఇంటి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే కోవలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ఇండ్ల కొరకు ఈ నెల 30 వరకు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి రెండు లక్షల 50 వేల రూపాయలు అందిస్తామని ప్రభుత్వాలు ఒక వైపు చెబుతున్నాయి. ప్రజలు సచివాలయం వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకుందామనుకుంటే ఆన్లైన్లో ఓటీపీలు గాని అప్లై చేసిన వెంటనే ఎర్రర్ మార్క్ రావడంతో తలలు పట్టుకుంటున్నారు. గడువు మాత్రం ఈ నెల ఆఖరి అని తెలిపిన వారు సంబంధిత పత్రాలు తీసుకోవాలన్న గృహాల కోసం దరఖాస్తుచేసుకోవాలన్నఇబ్బందికరంగా మారింది ప్రజలకు దీనిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేకదృష్టి పెడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదని నిల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ప్రజలు వేడుకునే పరిస్థితి ఏర్పడింది. ఇంటి స్థలాలు ఉన్న కొందరు గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలను పట్టుకుని వారికి కేటాయించక స్థలాలు ఎన్నో ఉన్నాయి అలాంటివారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న ఇండ్లకు అర్హులుగా ఏర్పడాలంటే ప్రభుత్వాలు చొరవ చూపితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదని మండలంలోని పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అటువంటి వారి సంఖ్యన గుర్తించాలనిగూడు లేని వారి పట్ల స్పష్టమైన విధానాన్ని తీసుకువచ్చి సహకరించాలని చిట్వేలి మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించిన హాసినికి అభినందనల వెల్లువ



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి రాంనగర్ కాలనీకి చెందిన ప్రతాప్ కుమార్ కుమార్తె హాసిని రాష్ట్ర స్థాయిలో 100, 200 మీటర్ల పరుగు పందెంలో రాణించినందున శనివారం గండబోయినపల్లి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి సద్దల చక్రపాణి కమిటీ సభ్యులు అమర్నాథ్ రెడ్డి రమేష్ బాబు ఓబుల్ రెడ్డి సర్పంచ్ గుర్రప్ప గంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి దొరబాబు రెడ్డి లు హాసినీకి స్వాగతం పలికి ఆలయంలోప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరంఅమ్మవారిఆశీస్సులతో పాటు కమిటీ సభ్యులు దీవెనలుఅందజేసిస్వామివారి ప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం స్పోర్ట్స్ లో రాణిస్తున్నందుకు ఆమెకు కమిటీ సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి సద్దల చక్రపాణి రెడ్డప్ప రెడ్డి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కలికిరి టీ చదివే వాండ్ల పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇలా రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం అందులో కలికిరికి సంబంధించిన బాలిక కావడంతో, తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని, శ్రీ సత్యమ్మ తల్లి ఆశీస్సులు వల్ల జాతీయ స్థాయిలో కూడా రాణించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకుకోచ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.ఆలయ కమిటీ కార్యదర్శి, సద్దల చక్రపాణి మాట్లాడుతూ కలికిరి మండలానికి చెందిన అమ్మాయి హాసిని రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రాణిస్తున్నందుకు గర్వకారణంగా ఉందని, మరిన్ని విజయాలు సాధించాలని ఎప్పుడు ఏ సహకారం కావాలన్నా మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈకార్యక్రమంలోఆలయకమిటీ సభ్యులు అమరనాథరెడ్డి,ఓబుల్‌రెడ్డి,రమేష్‌బాబు, సర్పంచ్ గుర్రప్ప, సుధాకర్ రెడ్డి, గంగిరెడ్డి, దొరబాబు రెడ్డి, పూజారి ఉత్తన్న,కృష్ణప్పఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# ఉంగరాల వారి ఓణీల ఫంక్షన్‌లో మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం నందు శనివారం జరిగిన ఉంగరాల సభాపతి మనవరాలు శివ ప్రకాష్ కుమార్తె ఉంగరాల తన్వి ఓణీల ఫంక్షన్ లో పాల్గొని ఆ పాపని వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని యువకుడు మృతి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలోని రేణుమాకులపల్లి పంచాయతీ ఈదలచెరువుపల్లికిచెందినజల్లా నరసింహులు కుమారుడు జల్లా మణి(24) ద్విచక్ర వాహనాన్ని బొలోర వాహనం ఢీకొని మృతి చెందాడు.శనివారం మణి గ్రామం నుండి గొర్రెల వద్ద కాపలాగా ఉన్న తన తండ్రి వద్దకు తన ద్విచక్ర వాహనంలో బయలు దేరాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న టమోటా బొలెరో వాహనం ఢీకొనడంతో మణి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని 108 వాహనంలో మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ పరిస్థితి విషమించడంతోమెరుగైనచికిత్సకోసంతిరుపతి తరలిస్తుండగా మార్గమధ్యంలో మణి మృతి చెందాడు. మణికి రెండేళ్ల కుమార్తె భార్య గీత గర్భిణీతో ఉం డడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. కుటుం బాన్ని పోషించాల్సిన కుమారుడు మృతితో ఆ కుటుంబం ఆశ్రయం కోల్పోయింది. విషయంతెలుసుకున్నతంబళ్లపల్లెఎస్సైఉమామహేశ్వర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

# గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం కల్పించండి

వెలుగు సంఘాలకు శిక్షణా కార్యక్రమం



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యనికి కృషి చేయాలని వెలుగు సంఘాలకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆదినారాయణ సూచించారు శనివారం ఎంపీడివో కార్యాలయంలో మం డలంలోని వెలుగు సంఘాలను వీధుల్లో చెత్తాచెదారం ఉండడంవల్ల వర్షాల వల్ల అక్కడక్కడ నీళ్లు నిలువ ఉండడం వాటి ద్వారా దోమలు వృద్ధి చెందడం వల్ల అవి మనుషులను కుట్టినచో వ్యాధులు ఆపించడం జరుగుతుందని వెలుగు సంఘాలు వారు గ్రామాలలో సూచనలు సలహాలు ఇచ్చి తడి పొడి చెత్తలను వేరు చేయించాలని ఈ సూచనలను గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికుల కు తెలియజేసి ఎక్కడెక్కడ చెత్త ఉందో వాటిని శుభ్రపరిచే విధంగా చూడాలని ఆయన వెలుగు సంఘాలకు ఆదేశించాడు

# ప్రభుత్వ పాఠశాలల్లో 100 రోజుల ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలి

ఎంఈఓ చక్రధర్ రాజు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : డిసెంబర్ 6.వతేదీ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళిక ప్రారంభమవుతుందని దానిని పటిష్టంగా అమలు చేయాలనిశనివారం హై స్కూల్ సబ్జెక్టు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం మండల పరిధిలోని అనంతంపల్లి హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ సమావేశాన్ని విద్యాధికారులు చక్రధర్ రాజు, నాగ తిరుమల రావు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చక్రధర్ రాజు మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థుల పట్లప్రత్యేకశ్రద్ధవహించి మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణుల య్యేలా బోధించాలని అన్నారు. విద్యాధికారి -2 నాగ తిరుమల రావు మాట్లా డుతూ గైర్హాజరు అవుతున్న విద్యార్థుల కారణాలు తెలుసుకొని వారు ప్రతి రోజు పాఠశాలకు వచ్చేట్టుగా హెడ్ మాస్టర్లు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఫణీంద్ర మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి ఫ్యామిలిని విమర్శిస్తే సహించేది లేదు

– శ్రీరామ్ చినబాబుకి వైకాపా విద్యార్థి విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు అభిలాష రెడ్డి హెచ్చరిక



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పెద్దిరెడ్డి కటుంబాన్ని విమర్శిస్తే పదవులు వస్తాయి అని ఏది పడితే అది మాట్లాడితే పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు చూస్తూ ఉండరని విద్యార్థి విభాగం నియోజ కవర్గం అధ్యక్షుడు అభిలాష రెడ్డి హెచ్చ రించారు.ఇటీవల పెద్దిరెడ్డి కుటుంబం పై తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఒక కౌన్సిలరుగా గెలవలేని శ్రీరామ్ చినబాబు ఓటమెరుగని పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పెద్దిరెడ్డి కుటుంబం పరితపిస్తోందన్నారు.తమ అధినేత మెప్పు పొందడానికి పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శలు చేస్తే శ్రీరామ్ చినబాబు తగిన రీతిలో బుద్ధి చెబుతామన్నారు. శ్రీరామ్ చినబాబు చరిత్ర అందరికీ తెలుసునన్నారు.మరోసారి పెద్దిరెడ్డి కుటుంబంపై వ్యాఖ్యలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా చమర్తి జగన్ మోహన్ రాజు

### నియోజకవర్గ అభివృద్ధికి చేయూత అందించాలని విజ్ఞప్తి



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గంలోని అన్నమయ్య ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ, నియోజకవర్గంలోని పలు సమస్యలను రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి ప్రతి విషయాన్ని కూలంకుషంగా విని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు చమర్తి తెలియజేసారు. అదేవిధంగా ఒక రోజులోనే రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని,అదేవిధంగా రాజంపేట ప్రాంతానికి రిలయన్స్ బయోటెక్ భారీ పరిశ్రమను కేటాయించినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# విశ్వం డిగ్రీ కళాశాలలో కమ్యూనికేషన్,సాఫ్ట్ స్కిల్స్ వర్క్‌షాప్




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విశ్వం డిగ్రీ కళాశాల మ్యాథమేటికల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో "ఇంటర్ఫేస్ బిట్వీన్ టెక్నికల్ స్కిల్స్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ఇన్ ఎన్రిచింగ్ ప్రొఫెషనల్ కెరీయర్స్" పేరుతో ఒకరోజు వర్క్‌షాప్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. రఘునాథరెడ్డిప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ గోదావరి జిల్లా ప్రగతి ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్)అసోసియేట్‌ప్రొఫెసర్‌డాక్టర్ దేముడు నాయుడు జుర్రెడ్డి ప్రధాన వనరుల వ్యక్తిగా వ్యవహరి ంచారు. విద్యార్థులకు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్,సాఫ్ట్ స్కిల్స్ నేటి పోటీ ప్రపంచంలో అత్యంత కీలకమని,వాటిని టెక్నికల్ స్కిల్స్‌తో అనుసంధానం చేసుకుంటే వృత్తిపరంగా విస్తృతమైన అవకాశాలు లభిస్తాయన్నారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ యుగంలో అంతర్వ్యక్తిగత, అంతర్గత వ్యక్తిగత నైపుణ్యాలు, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలు ఉద్యోగ ప్రపంచంలో మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నా యన్నారు తాజా సాంకేతిక పరిణామాలు, వాటి ప్రభావం, భవిష్యత్తులో టెక్నికల్ నైపుణ్యాల అవసరం గురించి కూడా ఆయన విశదీకరించారు. విద్యా ర్థులు తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవడానికి ఈ నైపుణ్యాలను సమర్థంగా ఆచరణలోకి తీసుకురావా లని సూచించారు. కంప్యూటర్ సైన్స్ మరియు మ్యాథమేటిక్స్ విభాగాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్ర మాన్ని కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రఘునాథరెడ్డి పర్యవేక్షిం చారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ శివప్రసాద్, కన్వీనర్ అండ్ హెచ్‌ఓడి బావాజాన్, అడ్వైజరీ కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, ఆర్షద్, రెడ్డెప్ప, కో-ఆర్డినేటర్లు సుధాకర్,ఆషియా,రెడ్డి శశికళ, గౌసియా బేగం తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.




# క్లీన్ అండ్ గ్రీన్ పై గ్రామాలలో మహిళలదే కీలక పాత్ర..




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాలలో క్లీన్ అండ్ గ్రీన్ పై మహిళా సంఘాలు అవగాహన కల్పించి కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఐకెపి మండల సమైక్య సభ్యులు, సచివాలయ సిబ్బంది కి క్లీన్ అండ్ గ్రీన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పారిశుధ్యం తోబాటు చెత్త సేకరణ అందులో తడి పొడి చెత్త వేరుచేసి ఎరువు తయారీపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ కు గ్రీన్ అంబాసిడర్లు చెత్త తరలింపుకు ప్రజలు సహకరించేలా అవగాహన పెంచాలన్నారు. దీంతోపాటు విరివిగా మొక్కలు పెంపకంతో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, మం డలంలోనిఐకెపి మండల సమైక్య సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి వృధాను అరికట్టాలి



**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండల పరిధిలోని ఈటి మార్పూరం పంచాయతీ నాయుడు వారిపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న నీటి ట్యాంక్ నుంచి నిత్యం నీళ్లు వృధా గా పోతున్నాయి. అనునిత్యం మోటార్ వేయడం వలన ఈ నీటి వృధా జరుగుతోంది. అవసరం లేకున్నా ఇక్కడ మోటార్లు వేసి నీటి వృధా కు కారణం అవుతున్నారు. ఇలాగే జరిగితే భూగర్భ జలాలు అడగంటుతాయి. విద్యుత్ బిల్లులు పంచాయతీ కి పెద్ద ఎత్తున రావడం, తరచూ మోటార్లు రిపేర్లు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయం పై డిప్యూటీ ఎంపీడీవో శ్రీకాంత్ ను వివరణ కోరగా పరిశీలించి నీటి వృధా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# దేశభక్తి,సామాజిక స్పృహను పెంపొందించడమే ఎన్.సి.సి ధ్యేయం

- టిడిపి నేత,విశ్రాంత విజిలెన్స్ డి.ఎస్.పి సుకుమార్ బాబు వెల్లడి
- శుభారామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్.సి.సి డే




**రామసముద్రం,మేజర్ న్యూస్ :** దేశభక్తి,సామాజిక స్పృహను పెంపొందించడమే ఎన్.సి.సి ధ్యేయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత విజిలెన్స్ డిఎస్పి సుకుమార్ బాబు పేర్కొన్నారు. శనివారం పుంగనూరు పట్టణ శివార్లలో శుభారామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి దేని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుకుమార్ బాబు మాట్లాడుతూ 1948లో ఎన్.సి.సిని స్థాపించడం జరిగిందని,భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎన్.సి.సి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎన్.సి.సి శిక్షణతీసుకోవడంద్వారా దేశభక్తిని పెంపొందించుకోవచ్చునన్నారు. ఇందులో శిక్షణ పొందిన విద్యార్థులకుసర్టిఫికెట్లు ప్రభుత్వం అందజేస్తుందని, ఈ సర్టిఫికెట్లు ద్వారా ఉన్నత్ విద్య,ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక కోటా లభిస్తుందన్నారు. ఎన్.సి.సిలో శిక్షణ పొందుతున్న ప్రతి సభ్యుడికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటుదేశభక్తిని పెంపొందిం చుకోవాలన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతోచదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా దేశ సమగ్ర అభివృద్ధిలోభాగస్వాములుకావాలని ఆయన పిలుపునిచ్చారు. సుకుమార్ బాబు ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు, హెచ్ఎంఎం హై స్కూల్ లో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు అనగా ( తేదీ : 23 -11 -2025 ) ఆదివారం ఉదయం: 9.00 గంటల నుంచి మధ్యాహ్నం : 1.00 వరకు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలో 5 మండలాల ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్న వారు మరియు నార్మల్ చెకప్ కోసం ప్రజలందరూతరలివచ్చిఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు,ఈ సందర్బంగా ఐదుమండలాలఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .




# సామాజిక కార్యక్రమాల్లో సిబ్బాల దినకర్



**కలికిరి మేజర్‌న్యూస్:** టిడిపి యువ నాయకులు సిబ్బాల దినకర్ గౌడ్ సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. కలికిరి మేజర్ పంచాయతీ అండే కురవపల్లికి చెందిన దినకర్ గౌడ్ గతంలో ఎన్నో సార్లు ఆలయాలకు మసీదులకు నగదు వితరణగా ఇవ్వడం, పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, వినాయక చవితి సందర్భంగా కలికిరి పట్టణంలో వినాయక విగ్రహాలు వితరణగా ఇవ్వడం వంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ కలికిరి పట్టణంలో తెలుగుదేశం పార్టీలో యువ నాయకుడుగా ఎదుగుతున్నాడు. ఈ కోణంలో శనివారం తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో కలికిరి పంచాయతీ, చెరువు ముందర పల్లి లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి తన వంతు సహాయం గా నగదు 20,000/ రూపాయలు వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో వంట వెంకటరమణ, చంద్ర, యర్రయ్య చిన్నప్ప, మునాఫ్, శివయ్య, మేస్త్రి చంద్ర, అప్పి, ధన మొదలగు వారుపాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకంలో భాగంగా మొక్కలు నాటు కార్యక్రమము

**కలికిరి మేజర్ న్యూస్:** జాతీయ సేవా పథకం( ఎన్ఎస్ఎస్) క్రింద వారం రోజులపాటుశిబిరాన్ని నిర్వహిస్తున్న ఎస్ వి వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆరవ రోజు భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వెటర్నరీ ఆసుపత్రి దగ్గర, రైతు సేవ కేంద్రం దగ్గర, పలు ప్రభుత్వ కార్యాలయాల దగ్గర వేప, వెదురు,కానుగ, చింత, మొదలైన మొక్కలను నాటడం జరిగింది. అనంతరం డ్వాక్రా మహిళలకు, గ్రామీణ యువతకు అదనపు ఆదాయం పొందడానికి వ్యవసాయసంబంధితకుటీరపరిశ్రమలైన పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం, విలువ ఆధారిత పౌష్టికాహారాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్‌ప్రదీప్, అసోసియేట్ డీన్ రిప్రజెంటేటివ్ జ్యోతి, పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయండి : టిఎల్ వెంకటేష్



**పీలేరు మేజర్ న్యూస్ :** చిత్తూరు రోడ్‌లో ఉన్న అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో గణిత శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు పరిమళ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ విద్యార్థినిలతో శృంగారానికి ప్రేరేపించే విధంగా మాటలు మాట్లాడుతూ మైనర్ బాలికలను తప్పు దోవ పట్టిచ్చే విధంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయురాలు పై ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ పీలేరు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్‌కి వినతిపత్రం ఇచ్చి కోరడం జరిగింది ఎస్సై లోకేష్ మాట్లాడుతూ కచ్చితంగా బాధితులు వచ్చి ఫిర్యాదు చేస్తే తక్షణం కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థినులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే ఉపాధ్యాయులే ఈ విధంగా విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వారిని చెడు వ్యసనాలకు ప్రేరేపించే విధంగా మాట్లాడటం చూస్తుంటే సభ్య సమాజం ఏమవుతుందో అని ఆందోళన వ్యక్తం చేశారు ఆ ఉపాధ్యాయురాలు గతంలో పనిచేసిన చోట్ల ఒక్కసారి విచారిస్తే ఎక్కడ కూడా సరిగ్గా పనిచేసిన దాకాలు లేవని గత రికార్డులే చెబుతున్నా యని అలాంటి ఉపాధ్యాయురాలో పై వెంటనే కేసు నమోదు చేసి విద్యార్థినీలకు మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని వారు కోరారు.

## లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటియుసి డిమాండ్




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం బంగంపేటలో త్రివేణి కంపెనీ వద్ద లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించు కోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేయడం జరిగినది. ముఖ్యంగా మాట్లాడుతూరిలేషన్స్ కోడ్ (2020), కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ(2020), ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండీషన్స్ కోడ్(2020) ఉన్నాయి. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీటిని తీసుకొచ్చింది. ఈ లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక వర్గం గత ఆ ఐదు సంవత్సరాల నుంచి అలుపెరిగిన పోరాటాలు సాగిస్తున్న, కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం సరైనది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్పొరేట్ యాజమాన్యాలు చెప్పింది వేదం కానున్నది. కార్మిక సంస్కరణల పేరుతో కార్మిక హక్కులపై కోతపడుతుంది. మహిళా కార్మికులను నైట్ షిఫ్ట్‌లు పని చేయించడం వల్ల వారికి భద్రత కరువు అవుతుంది. పని గంటల పెంపు వల్ల ఇండస్ట్రీలలో కర్మాగారంలో పనిచేసేకార్మికులుతీవ్రఅలసటకుగురై, అనారోగ్యానికి గురి అవుతారు. ఈ లేబర్ కోడ్లు అమలువైతే కార్మికుల జీవితాలు, జీవనోపాధి ని చంపేయడమే అవుతుంది.కార్పొరేట్లు,పెట్టుబడి దారుల చేతుల్లోకి కార్మిక వ్యవస్థ వెళుతుంది. అందుకని ఈ నాలుగు లేపల కోడ్లను వెంటనే రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ త్రివేణి కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు కోశాధికారి వరప్రసాద్ పూర్ణ కుమార్ రాజు కార్మికులు పెంచలయ్య రమణ భాషవెంకటరమణచిన్నయ్య సుబ్రహ్మణ్యం రెడ్డయ్య రామకృష్ణ,నరసింహమూర్తి, రవి, వెంకటేశ్వరరావు, శ్రీను, రాహుల్, ప చంటి, శ్రీనివాసరావు, నారాయణ, కృష్ణ, ,తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి శతజయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతవర్ష (100వ) జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి సేవా సమితి మరియు అనుబంధ భజన మండళ్ల ఆధ్వర్యంలో నేడు అనగా (ఆదివారం) విశేష కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేడుకలు ఉదయం 5.15 గంటలకు ఓంకారం,సుప్రభాతం,నగరసంకీర్తనతో ఆరంభమవుతాయి. అనంతరం 7 గంటలకు పతాకావిష్కరణ,9 గంటలకు శ్రీ సత్యసాయి సహస్రనామార్చన,11 గంటలకు స్వామివారి చిత్రపట ఊరేగింపు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నారాయణ సేవ,అనంతరం 2 గంటలకు మహిళలకు చీరలు,పురుషులకు పంచెలు,షర్ట్ లు పంపిణీ చేపడతారు. సాయంత్రం 5 గంటలకు భజనలు,6 గంటలకు ముఖ్య అతిథుల అధ్యాత్మిక ప్రసంగాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సంస్థల అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యన్.వి.యన్.యల్. శివ కుమార్,జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్‌రావు,ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గోపికృష్ణ తదితరులు భక్తులకు ప్రసంగించనున్నారు.అలాగే డబ్ల్యూ.కృష్ణకుమారి (సాయి గణేష్ మెస్) సైతం పాల్గొననున్నారు. సాయంత్రం 6.45 గంటలకు స్వామివారి ఉయ్యాలోత్సవం, అనంతరం బర్త్‌డే కేక్ కటింగ్,మహా మంగళహారతి,ప్రసాద వినియోగంతో కార్యక్రమం ముగియనుంది.వేడుకలకు భక్తులను అధిక సంఖ్యలో హాజరవ్వాలని నిర్వహకులు కోరారు.మరిన్ని వివరాలకు 9490485529, 9701747941 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం ఎస్‌టియు నూతన కార్యవర్గ ఎన్నిక రాయచోటి డైట్ లో జరిగిన రీజినల్ సమావేశం లో సుండుపల్లి ఎస్‌టియు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్‌టియు నాయకులు అరిఫులా తెలిపారు.ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారాలు, పాఠశాల బలోపేతానికి కృషి చేస్తుంది. మండలఅధ్యక్షులుగాబి.భీమలనాయక్, ప్రధానకార్యదర్శిగా పి.ఆంజనేయులు, కోశాధికారి గా అంజాద్ బాషా, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ నాయక్,కృష్ణా నాయక్, రాం ప్రసాద్ , నాగముని నాయక్ ,కార్యదర్శులుగా ప్రసాద్ రెడ్డి, నదీమ్ అహ్మద్, లక్ష్మి శేఖర్, హుసేన్ బాషా, నాగరాజ నాయక్,నరసింహులు,రాజశేఖర్,పి రామయ్య ,సిద్దయ్య, మహిళా కన్వీనర్లుగా పద్మ నాగరత్నలను జిల్లా కౌన్సిలర్లుగా రవీంద్ర రెడ్డి, అరిఫుల్లా, గణపతి నాయక్, ఇస్మాయిల్ మణికంఠ ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి మధు, రవీంద్ర రెడ్డి, జిల్లా మైనారిటీ కన్వీనర్ మున్వర్ బాషా ఇంక జిల్లా నలుమూలల నుంచి ఎస్‌టియు నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## మదనపల్లిలో షాదీ మహాల్ నిర్మాణాన్ని పూర్తి చేయండి

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతి

- టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.మస్తాన్



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : మదనపల్లి పట్టణం,ఇందిరా నగర్ లో అసంపూర్తిగా ఉన్న షాదీ మహాల్ ను పూర్తిచేయాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్ విన్నవించారు.శనివారం మంత్రి ఫరూక్ మదనపల్లి పట్టణంలో పర్యటించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసగృహం వద్ద జరిగిన మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారి కమ్యూనిటీకి సంబంధించి అభివృద్ధి,సంక్షేమం,సమస్యల గురించి ప్రస్తావించారు. ఇందులోభాగంగారాష్ట్రంలోనేతొలిసారిగా ముస్లిముల వివాహాలకు సంబంధించి షాదీ మహాల్ ను 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించడం జరిగిందన్నారు.సుమారు 25 సంవత్సరాల అవుతున్న ఇప్పటివరకు పూర్తి కాలేదని మంత్రి దృష్టికి తెచ్చారు.స్పందించిన మంత్రి వెంటనేనిధులుమంజూరుచేసిషాదీ మహాల్ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్.ఆర్.వీధి బాబా,సాజిద్,దాదు తదితరులు పాల్గొన్నారు.